# "దారి తప్పబోయిన ఓ చిన్నారి జాలి కథ"



★ రచన : శ్రీ ఓంశివ ★

నేను 'పాలిటెక్నిక్' వైజాగ్‌లో చదివే రోజుల్లో మా అనకాపల్లి నుండి రోజూ ట్రైన మీద వెళ్ళి, వస్తూ ఉండేవాడిని. మధ్యాహ్నం క్లాస్‌లు చివరి పీరియడ్స్ లేక పోతే, నడిచే పట్టాల వెంబడి స్టేషన్‌కి వెళ్లేవాడిని! అలాగే ఒకరోజు వెడుతుంటే, ఒక పది సం॥లోపు కుర్రాడొకడు ఆవలి పట్టా మీదనుండి వచ్చే 'పలాస' పాసింజర్ వైపు వెళ్ళబోతూ కనిపించాడు. నేను కాస్త కంగారుగా పరుగెత్తి వెళ్ళి, వాడిని రెక్క పట్టుకొని ఇవతలకి తీసు కొచ్చాను. లేకపోతే, వాడు రైలుక్రింద పడి, పచ్చడి అయ్యేవాడే!

చింపిరి జుత్తు. జారిపోతున్న నిక్కరు. ఏదో వుందని పించే ఒక కమేజు. వాడి అవతారం. చేతిలో చిన్న గోనె సంచి. చూడగానే, జాలి గొలిపే మొఖం. వాడిని నెమ్మదిగా అనునయంగా అడగ్గా తెలిసింది. వాడిది 'కొత్తూరు' అనే అనకాపల్లి దగ్గరలో నున్న గ్రామమని. తండ్రి పోయిన తరువాత రెక్కలు ముక్కలు చేసుకొని పెంచుతున్న వాడి తల్లికి, ఉన్న కాస్త పొలంలో పండిన 'గోంకూర' అమ్మడానికి విపరీతమయిన జ్వరం అడ్డు వచ్చింది.

ఆమె కొడుకుని పిలిచి, గోంగూర తీసుకొని 'అనకాపల్లి'లో అమ్మి రమ్మంది. కాని వాడు, బడికి టైమ్ అయిపోతుందని మారాం చేసాడు. ఆమె రెండు దెబ్బలు వేసి, గోనెసంచితో గోంకూర నెత్తిన పెట్టి పంపింది. వాడికి అహం పొడుచుకొచ్చి, గోంకూర ఎక్కువ ఖరీదుకు అమ్మదామని వైజాక్, వాళ్ళ ఊరు మనిషితో కలిసి బయలుదేరాడు.

వాడిదగ్గర టిక్కెట్ లేకపోవడం వలన. ఆమె వాడిని 'కంచెరపాలెం గేటు' దగ్గర దింపి, 'ఆ బజారులో గోంకూర అమ్మి, ఈ పట్టాల వెంటే వచ్చేయి! నేను అక్కడ వుంటా'నని చెప్పింది. వాడు అలాగే వస్తూ... వస్తున్న పాసింజర్ లాంటి దానిలోనే ఉదయం రావడం వలన, అదే పోతుందని...ఆ బండి ఎక్కే ప్రయత్నం చేసాడట!

నేను ఆ సమయబలో అక్కడ లేకపోతే, అతని కథ సమాప్తి అయ్యేదే?! కాని దేవుడి దయవలన బ్రతికాడు. వాడిని తీసుకొని, స్టేషన్‌కి వెళ్లాను. కాని వాళ్ళ ఊరుమనిషి ఎక్కడా కనిపించలేదు. వాడిముఖం-మధ్యాహ్నం భోజనం చేయకపోవడం వలన నీరసంగా కనిపించింది. వాడికి ఒక గ్లాసుడు మజ్జిగ యిప్పించాను. వాడు కాస్త తెప్పరిల్లినట్లు కనిపించాడు, వాడికి టిక్కెట్ తీద్దామనుకొనేసరికి, బండికి సిగ్నల్ యిచ్చారు. ఏదయితే అదే అయిందని, వాడిని 'బొకారో-మద్రాస్' ఎక్స్‌ప్రెస్ ఎక్కించాను,

With best compliments from :

**UNIVERSAL LAUNDROMAT**



Reversible cloth, Washing Machine-
fully stainless steel.
Approved by Quality Control Centre

Phone : 26035

Mfrs. :

**EMPIRE INDUSTRIES**

No. 5, Corporation Shopping Complex
JAIL ROAD, COIMBATORE-641 018.


ట్రైన్‌లో మా ఫ్రెండ్ లక్ష్మణరావు కలిశాడు. విషయం వివరించాను. వాడికి 4 రోడ్లనుండి తెలుసునట. 'నీవు వెళ్ళేటప్పుడు కాస్త అక్కడవరకు దిగబెట్ట'మని చెప్పాను. అందుకతడు అంగీకరించాడు. అదృష్ట వశాత్తు-టి టి, ఇ. మా వైపు రాలేదు. అనకాపల్లిలో దిగాం. వాడిని జాగ్రత్తగా నాలుగు రోడ్లదగ్గర వదిలేశానని, వాడు వెళ్ళిపోయాడని మా ఫ్రెండ్ మరుసటిరోజు చెప్పాక కాస్త రిలీఫ్ ఫీల్ అయ్యాను.

ఇలాంటి కుర్రాళ్ళు మనకు చాలా మంది తారస పడతారు. ఇంటిలో అలిగి. వచ్చేస్తారు. ఏమీ సరిగ్గా తెలీదు. ఆ క్షణం వారు తెగిన 'గాలి పటం' అని వారికి తోచదు పాపం! ఎటు గాలి వీస్తే...అటు వెళ్ళిపోతారు. కాబట్టి ఇలాంటివా కనిపిస్తే...వారిని ఒక ఒడ్డుకు చేర్చడం... మనలాంటి వారి విధి! మరి మీరేమంటారు?




"క థాం జ లి" దీపావళి సంచికకు మా శుభాకాంక్షలు !



## కా వ లె ను

మా చేత తయారించు అత్యుత్తమమైన జంకాళాలు, బెడ్ షీట్లకు ఆర్డరు బుక్ చేయుటకు కొత్త కమిషన్ ఏజెంట్లు కావలెను.

మీకు కావలసిన వాటికి మా అధికారం పొందియున్న ఏజెంట్ల వద్ద ఆర్డరివ్వండి.

— : Mfrs : —

Phsne : 2261

# Nandakumar Industrials

**P. B. No. 57 : : BHAVANI-638 302.**